అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

- గగ్గలపల్లిలో ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఎండీ గౌతమ్

నాగర్‌కర్నూల్, జూన్ 3 : పేదల ఆశలకు ఆదరణగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వసాయం, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందించాలని, రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణాశాఖ ఎండీ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం మండలంలోని గగ్గలపల్లిలో కలెక్టర్ సంతోష్‌తో కలిసి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక చేయాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో ఎంపిక చేసిన పైలట్ ప్రాజెక్టు గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టరేట్‌లో మొదటిదశలో చేపట్టిన పైలట్ గ్రామాల వారీగా ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల రెండోదశలో ఎంపిక చేయనున్న లబ్ధిదారుల వివరాలపై ఎండీ సమీక్షించారు. జిల్లాలోని 20మండలాలు, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపాలిటీల వారీగా ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్లు ఎలా పూర్తిచేయాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామకమిటీలు గుర్తించిన వారి తోపాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. పైలట్ కింద ఎంపిక చేసిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించి, అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతిరోజూ సాయంత్రం తమకు పంపించాలని వారు సూచించారు.

గగ్గలపల్లిలో ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎండీ గౌతమ్, కలెక్టర్ సంతోష్

మండలంలోని గగ్గలపల్లి గ్రామంలో కలెక్టర్‌తో కలిసి ఎండీ ఇండ్లను పరిశీలించారు. వివిధ దశల్లో పురోగతిలో ఉన్న ఇండ్లకు లబ్ధిదారులే ఫొటో తీసి పంపితే వారి ఖాతాల్లో దశల వారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటికి ఎంత ఖర్చు అవుతుందో అంతే పెట్టు కోవాలని, అదనంగా ఖర్చు చేసి అప్పులపాలు కావొద్దన్నారు. ఇసుక ఫ్రీగా లభిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే సరిపోతుందన్నారు. వారి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం, హౌజింగ్ పీడీ సంగప్ప, డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేసు, డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌజింగ్ ఏఈలు పాల్గొన్నారు.

వేగవంతంగా నిర్మించాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 3 : ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ డీఎం గౌతమ్ అన్నారు. మంగళవారం మండలంలోని రఘుపతిపేట గ్రామంలో ఇండ్ల పథకం కింద ఎంపికైన ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. నిర్మాణాలు వేగవంతంగా జరగడం పట్ల ఆయన సంతోశం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, ఆయాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

విద్యాశాఖ కార్యాలయానికి తాళం

- ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేసిన విద్యార్థి నాయకులు

కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థిసంఘం నాయకులు

అచ్చంపేటరూరల్, జూన్ 3 : విద్యార్థి సంఘం నాయకులు విద్యారంగ సమస్యపై వినతిపత్రం అందించేందుకు ఎంఈవో కార్యాలయానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చికి వినతిపత్రాన్ని అంటించి నిరసన తెలిపిన ఘటన మంగళవారం అచ్చంపేటలో చోటు చేసుకున్నది. విద్యార్థి సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి బీ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు కల్పించాలని కోరుతూ అచ్చంపేట ఎంఆర్‌సీ కార్యాలయానికి వెళ్లగా అప్పటి వరకు కార్యాలయం తెరచుకోలేదు. తర్వాత వెళ్లినా ఎంఈవో లేకపోవడంతో ఆయన కుర్చీకి వినతిపత్రం అంటించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ విషయమై ఎంఆర్‌సీలో స్ట్రాంగ్ టీచర్ రఘునాథ్‌రెడ్డిని వివరణ కోరగా ఎంఈవో జీవన్‌కుమార్ ఉన్న తాడూరుల ఆదేశాల మేరకు మూడురోజులు హైదరాబాద్‌లో జరుగుతున్న శిక్షణ తరగతులకు వెళ్లారని చెప్పారు. తాము ఎప్పటి సమయానికే కార్యాలయాన్ని తెరిచి ఉంచామని విద్యార్థి సంఘం నాయకులు అనవసరంగా రభస చేస్తున్నారని చెప్పారు.

పైరవీలు చేస్తే ఇల్లు రద్దు చేస్తాం

ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, జూన్ 3: గ్రామాల్లో ఫైరవీకారుల, నాయకులు ఫైరవీలు చేసి, లబ్ధిదారుల నుంచి లంచాలు తీసుకుంటే లబ్ధిదారులకి ఇల్లు రద్దుచేసి, పార్టీలో అలాంటి వారు ఉంటే తొలగిస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో లబ్ధిదారులకు ఇండ్ల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇండ్లు, ప్రభుత్వ పథకాలను ఇప్పిస్తామని చెప్పి లంచాలు తీసుకుంటే ప్రభుత్వ పరంగా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీ సంగప్ప, ఎంపీడీవో రాఘవులు, తాసీల్దార్ శ్రీకాంత్, వైర్మన్ రాజేందర్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

చారకొండలో యోగావాక్ కార్యక్రమంలో వైద్యులు

చారకొండ, జూన్ 3 : ప్రతి రోజూ యోగాచేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయుర్వేద, పీహెచ్‌సీవైద్యుడు గాయత్రి, సృజన అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో మంగళవారం యోగావాక్ కార్యక్రమం నిర్వహించారుకార్యక్రమంలో వైద్య సిబ్బంది చారి, మేషేక్, యోగా ఇన్‌స్ట్రక్టర్లు సునంద, మల్లేశ్, దేవేందర్, కవిత, ఫార్మాసిస్టు బిచ్యానాయక్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జూన్ 3: మండలంలోని మన్ననూల్‌లో ప్రభుత్వ ఆయుర్వేదిక్ దవాఖాన ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు.. గ్రామంలో యోగా వాక్ నిర్వహించి యోగా చేస్తే కలిగే ప్రయోజనాలను గ్రామప్రజలకు వివరించి యోగాసనాల ను ప్రజలచేత వేయించారు. కార్యక్రమంలో వైద్యులు సుధాకర్, వైద్యసిబ్బంది, యోగా టీచర్లు సురేశ్‌కుమార్, పద్మ పాల్గొన్నారు.

బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

శిక్షణలో పాల్గొన్న డీఈవో రమేశ్

డీఈవో రమేశ్

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 3 : బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని డీఈవో రమేశ్ అన్నారు. జిల్లావిద్యాశాఖ, ప్రజ్వల స్వచ్ఛంద హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పట్టణంలో మంగళవారం జిల్లాలోని కేజీబీవీ, మోడల్‌స్కూల్, అర్బన్ రెషిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని, అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో శోభారాణి, ప్రజ్ఞ సీనియర్ కో ఆర్డినేటర్ సురేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచితవిద్యను అందించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 3 : జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని కోరుతూ మంగళవారం డీఈవో రమేశ్‌కు టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఇద్దరు పిల్లలకు ఉచితవిద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీచేయాలని కోరగా అందుకు స్పందించిన డీఈవో సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటరమణకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతో పాటు రాయితితో కూడినవిద్యను అందించే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్‌గౌడ్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రదీప్, సురేశ్, ఉమాశంకర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలపై పోరాటం కొనసాగిస్తాం

కల్వకుర్తి, జూన్ 3 : ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాద విధానాలను బీజేపీ ప్రజలపై రుద్దుతూ మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నాలు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ ఆరోపించారు. బీజేపీ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా రాజకీయ శిక్షణ తరగతులకు మంగళవారం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యుడు ఆంజనేయులు, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, JYOTHI R W/o BABU RAO P, R/o H-No: 11-8/4/A, Krishna Nagar, Marlu, Mahabubnagar town and Dist.Telangana., hereby declare that I have changed my name from MANJULA RAO to JYOTHI R.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

కల్వకుర్తి రూరల్, జూన్ 3 : కల్వకుర్తి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆదర్శ విద్యాలయం1999-2001 పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులకు మెమెంటోలను అందించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నవోదయ 6వ తరగతికి దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి, జూన్ 3 : మండలంలోని వట్టెం గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26గాను 6వ తరగతి ప్రవేశం కోసం పరీక్ష రాసేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు జూలై 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రవేశపరీక్ష డిసెంబర్ 17న నిర్వహిస్తామన్నారు.

9న అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్ర

నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 3 : జ్యేష్ఠ శుక్ల పౌర్ణమిని పురస్కరించుకొని అరుణాచాల గిరి ప్రదక్షిణకు నాగర్‌కర్నూల్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు ఈ నెల 9వ తేదీన సోమవారం సాయంత్రం 8 గంటలకు నాగర్‌కర్నూల్ బస్‌స్టేషన్ నుంచి బయలుదేరుతుందని డీఎం యాదయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. లగ్జరి బస్సు చార్జీపెద్దలకు రూ.3,600, పిల్లలకు రూ.2,400లుగా నిర్ణయించామని, బుకింగ్ కోసం 9490411590కు సంప్రదించాలన్నారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

లింగాల, జూన్ 3: విద్యుదాఘాతంతో పూరిగుడిసె దగ్ధమై దాదాపు రూ.50వేలు నష్టం వాటిల్లిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన కథనం మేరకు.. మండలంలోని అంబట్‌పల్లికి చెందిన పూర్ణకంటి దేవయ్య వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి పొలానికి వెళ్లినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌కు గురై మంటలు చేలరేగినట్లు తెలిపారు. గమనించిన చుట్టు పక్కల ప్రజలు సమాచారం ఇవ్వడంతో బాధితుడు సంఘటన స్థలాన్ని చేరుకునేటప్పటికి గుడిసెలో ఉన్న వంటసామాగ్రి కాలి బుడిదైనట్లు బోరున విలపించాడు.

మురుగుకాల్వల పరిశీలన

కల్వకుర్తి, జూన్ 3 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని మురుగుకాల్వలను మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ పరిశీలించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధమవ్వాలి

తాడూరు, జూన్ 3 : ప్రజా ఉద్యమాలు చేసేందుకు సమయం ఆసన్నమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాలనర్సింహ అన్నారు. మండలంలోని గుంతకోడూరు గ్రామంలో శాఖ మహాసభ బాలనర్సింహ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య హాజరై మాట్లాడారు. మహాసభ అనంతరం నూతన కార్యదర్శిగా ఏకాంబరంగౌడ్, సహాయ కార్యదర్శులుగా కొంగరి శ్రీనివాసులు, తూముకుంట రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కుతుబుద్దీన్, డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తిమ్మాజిపేట, జూన్ 3 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హరి ప్రసాద్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం రాత్రి బావాజీపల్లి గ్రామంలో కమ్యూనిటీ పోలీస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫోన్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని,గుర్తు తెలియని వ్యక్తులతో ఓటీపీ చెప్పవద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెంట్లవెల్లి, జూన్ 3 : మండలంలోని గోపులాపురం గ్రామానికి చెందిన వడ్డేమాన్ రాములమ్మ, మీసాల అయ్యన్న ఇటీవలే అనారోగ్యానికి గురై మృతిచెందిన విషయం తెలుసుకున్న కాగ్రెస్ మండల సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించి వేరువేరుగా రూ.5వేల గ్రామస్థులతో కలిసి అందజేశారు. అదేవిధంగా స్రవంతి చదువు నిమిత్తం రూ.10వేలను అందజేశారు. అనారోగ్యానికి గురైన బాలస్వామిగౌడ్‌తో పాటు, చికిత్స పొందుతున్న రమేశ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేకల గోపాల్ యాదవ్, వెంకటనరసింహారెడ్డి, మాజీఎంపీటీసీ సత్యనారాయణగౌడ్, కృష్ణయ్య, సత్యనారాయణ, సంజీవరెడ్డి, వెంకటస్వామి

పీసా చట్టంపై అవగాహన సదస్సు

బల్మూరు, జూన్ 3: ఉమామహేశ్వర ప్రాజెక్ట్ నిర్మాణం కోసం గత 24న అధికారులు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కానీ గ్రామంలో పీసా చట్టం కమిటీ లేనప్పుడు ప్రాజెక్ట్ కోసం తీర్మానం ఎట్ల చేస్తామని చెంచులు, గిరిజనులు ఐటీడీఏ అధికారి లలితను మంగళవారం ప్రశ్నించారు. సంబంధిత అధికారి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామంలో సమావేశం ఏర్పాటుచేసి పీసా చట్టం ద్వారా ప్రాజెక్ట్ కోసం అనుకులంగా తీర్మానం చేసినట్లు సంతకాలను చేయించుకోవడంతో ఆమెను చెంచులు, గిరిజనులు ప్రశ్నించారు. గ్రామంలో సమయంలో కేటాయించి కమిటీ వేయాలని వారు అధికారికి సూచించారు. ఆమె గ్రామంలో త్వరలో పీసా చట్టంపై కమిటీ వేస్తామన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

- కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, జూన్ 3 : రైతులు భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకొచ్చారని, మంగళవారం నుంచి నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. మంగళవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో రెవెన్యూసదస్సు నిర్వహించగా కలెక్టర్ సంతోష్ రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చట్టంలోని అంశాలను వివరిస్తూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. మిగతా 19మండలాల్లో అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు : ఆర్డీవో

వెల్దండ, జూన్ 3 : భూ సమస్యల పరిషారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిసుందని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలం అజిలాపూర్ గ్రామంలో తాసీల్దార్ కార్తీక్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో పరిశీలించారు. అదేవిధంగా ఎర్రపల్లి గ్రామంలో డీటీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూసదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు శైలాజ, శంకర్, అజిలా పుల్ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, మాజీఎంపీటీసీ మల్లే శ్రీశౌడ్ ఉన్నారు.

సదస్సులు పారదర్శకంగా చేపట్టాలి :ఆర్డీవో

చారకొండ, జూన్ 3 : భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు పారదర్శంగా చేపట్టాలని అధికారులకు ఆర్డీవో శ్రీను సూచించారు. మంగళవారం కమాల్‌పూర్, శేరిఅప్పారెడ్డిపల్లిలో రెవెన్యూ సదస్సును పరిశీలించారు. మంగళవారం నిర్వహించిన సదస్సులో కమాల్‌పూర్‌లో 25, శేరిఅప్పారెడ్డిపల్లిలో 38 దరఖాస్తులు స్వీకరించినట్లు తాసీల్దార్ సునిత తెలిపారు. కార్యక్రమంలో డీటీ విద్యాధరిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, ఆర్ఐలు భరత్‌గౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి,జూన్ 3 : గ్రామాల్లో వున్న భూ సమస్యలపై భూ భారతిలో రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. బాచారం గ్రామంలో సదస్సు నిర్వహించారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, జూన్ 3 : రెవెన్యూసదస్సును ప్రజలు రైతులు విని యోగించుకోవాలని తాసీల్దార్ యూసుఫ్ అలీ అన్నారు. మండలంలోని రాంరెడ్డిపల్లి, సర్సంనల్లి గ్రామాల్లో సదస్సును ఆయన ప్రారంభించారు. రాంరెడ్డిపల్లిలో తాసీల్దార్, సర్సంపల్లిలో డీటీ శ్రీనివాసులు సదస్సును ప్రారంభించారు. కార్యక్రమంలో రైతులు ప్రజలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ : వెంకటాపూర్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

బల్మూర్‌లో..

బల్మూరు, జూన్ 3: భూసమస్యల పరిష్కరరానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తాసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. కొత్తపల్లి, పోల్లెపల్లి గ్రామాల్లో సదస్సులను నిర్వహించారు. పోల్లెపల్లిలో 18దరఖాస్తులు, కొత్తపల్లిలో 3 వచ్చాయన్నారు. కార్యక్రమంలో డీటీ కేశవ్ ఉన్నారు.

తిమ్మాజిపేలో..

తిమ్మాజిపేట, జూన్ 3 : సదస్సులలో సమస్యలను వివరించి పరిష్కరించుకోవాలని ఆర్డీవో సురేశ్ సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎదిడేల్లి, అప్పాజిపల్లిలో సదస్సులను నిర్వహించారు. మొదటి రోజు 2, గ్రామాల్లో 20 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో డీటీ జ్యోతి పాల్గొన్నారు.

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

అమ్రాబాద్, జూన్ 3: మండలంలోని అన్ని గ్రామాల్లో సదస్సులను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ శైలేంద్రకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 4న మన్ననూర్, బీకే ఉప్పునుంతల, 5న మాచారంలో నిర్వహిస్తామని ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు న్విహిస్తామన్నారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఉప్పునుంతల, జూన్ 3: భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి పట్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మాధవి అన్నారు. మంగళవారం ఉప్పరిపల్లిలో జరిగిన సదస్సులో ఆర్డీవో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీటీ పరుశునాయక్, ఆర్ఐ సుజాత పాల్గొన్నారు.

28 దరఖాస్తుల స్వీకరణ

వంగూరు, జూన్ 3 : మండలంలోని తిరుమలగిరి వెంకటాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో వెంకటాపుల్ నుంచి 14, తిరుమలగిరిలో 14 దరఖాస్తులను అందించినట్లు తాసీల్దార్ మురళీమోహన్ తెలిపారు.కార్యక్రమంలో డీటీ సుదర్శన్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో

కొల్లాపుల్ రూరల్, జూన్ 3 :భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం తోడ్పడుతుందని ఆర్డీవో బన్సీలాల్ అన్నారు. నర్సింగరావుపల్లి 14వవార్డు, తాళ్ల నర్సింహపురం 15వ వార్డులో రెవిన్యూ అధికారు భూ భారతి సదస్సు నిర్వహించారు. రెండుగ్రామాల నుంచి మొత్తం 17దరఖాస్తులు వచ్చాయని తాసీల్దార్ విష్ణువర్ధన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి : ఎంపీ

అచ్చంపేటరూరల్, జూన్ 3: భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం తీసుకొచ్చిందపి ఎంపీ మల్లురవి అన్నారు. మంగళవారం మండలంలోని పుల్జాలలో రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి హాజరై మాట్లాడారు..ఆర్డీవో మాధవి మాట్లాడుతూ.. భూ సేకరణ కేసులు వంటి వాటిపై దరఖాస్తులు సదస్సులో స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ చైర్మన్ రాజేందర్, తాసీల్దార్ సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతటి రజిత, బీరం మాధవరెడ్డి, రామనాథం పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, జూన్ 3: భూ సమస్యలు పరిష్కరించడానికే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ పాండునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని వల్ల భూపూర్, మానాజీపేట, రాయవరం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

నాణ్యమైన విత్తనాలు అందిచడమే లక్ష్యం

లింగాలలో విత్తనాలను పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్త జహాన్

చారకొండ, జూన్ 3 : రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏవో తనూజరాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ యూనివర్శిటీ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి(కేఎన్ఎం-1638), జొన్న(పీవైపీఎస్2) విత్తనాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు వంశీ, మహేశ్వరి, అనూష, నాయ